వేదన మిగిల్చిన వరద

- ధ్వంసమైన వంతెనలు, రహదారులు
- దెబ్బతిన్న వరి, పత్తి పంటలు
- తాగునీటికి సైతం ఇబ్బందులు



తిరువూరు పట్టణానికి తాగునీరందించే పంపింగ్ స్కీమ్‌ను పరిశీలిస్తున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ కస్తూరిబాయి, అధికారులు



తిరువూరు మండలం టేకులపల్లి వద్ద వరద ప్రవాహానికి ధ్వంసమైన రహదారి

తిరువూరు: అల్పపీడన ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, వరదలతో వంతెనలు, రహదారులు పలుచోట్ల పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎన్నో ఆశలతో సాగుచేసిన పంటలు దెబ్బతిన్నాయి. చుట్టూ నీరు ఉన్నా దాహార్తి తీర్చుకునేందుకు గుక్కెడు మంచినీరు సైతం బాధితులకు లభించడంలేదు. వర్షాలు, వరదలు ప్రజలకు తీరని వేదన మిగిల్చాయి.

ముంపులో ఫిల్టర్ పాయింట్లు, బోర్లు..

తిరువూరు మండలంలో తాగునీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది. రక్షిత మంచినీటి పథకాల కోసం ఏర్పాటు చేసిన మోటార్లు, పైపులైన్లు వరదనీటిలో మునిగిపోవడంతో గత వారం రోజులుగా పలు గ్రామాలకు తాగునీరందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తిరువూరు నగర పంచాయతీ పరిధిలో కట్టెలేరు పంపింగ్ స్కీముకు అనుబంధంగా ఉన్న ఫిల్టర్ పాయింట్లు, బోర్లు వరదలో మునిగిపోయాయి. కట్టెలేరు వరద ఉధృతి తగ్గకపోవడంతో రక్షిత మంచినీటి సరఫరా నిలిచిపోయింది. ప్రతి రోజూ 3 లక్షల లీటర్లకు పైగా రక్షితనీటిని కుళాయిల ద్వారా సరఫరా చేసే నగర పంచాయతీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. ట్యాంకర్ల ద్వారా పలు వార్డుల్లో తాగునీటి సరఫరా చేపట్టింది. బుధవారం కట్టెలేరు వద్ద వరద ఉధృతిని పరిశీలించిన అధికారులు మరో 10 రోజుల వరకు పంపింగ్ స్కీము పునరుద్ధరించే అవకాశం లేదని చెబుతున్నారు. మండలంలోని కట్టెలేరు, పడమటి వాగు పరివాహక గ్రామాల్లో కూడా రక్షిత మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉంది.

ధ్వంసమైన రహదారులు, వంతెనలు

భారీవర్షాలతో తిరువూరు మండలంలోని గ్రామీణ రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అడసర్లపాడు–తిరువూరు, శ్రీరాంపురం–పేరువంచ, తిరువూరు– రఘునాథబంజరు, జీకొత్తూరు–చౌటపల్లి, గానుగపాడు–టేకులపల్లి, మల్లేల– లక్ష్మీపురం రహదారులపై పలుచోట్ల కల్వర్టులు, వంతెనలు ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. కట్టెలేరు, పడమటివాగు, వెదుళ్లవాగు, విప్పలవాగుల వరద ఉధృతితో గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు నిలిపివేశారు.

5వేల ఎకరాలకు పైగా నష్టం

మండలంలో సాగులో ఉన్న ఖరీఫ్ వరి, పత్తి పైర్లు వరదనీటిలో మునిగిపోయాయి. వాగుల్లో వరద నీరు పొలాల్ని ముంచెత్తడంతో వరిపైర్లకు పెద్దఎత్తున నష్టం వాటిల్లింది. మండలంలో 5 వేల ఎకరాలకు పైగా ఖరీఫ్ పైర్లు దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. నీట మునిగిన పంటలను కాపాడుకునేందుకు రైతులు యత్నిస్తున్నారు.

మామిడి తోటల్లో నీటిని తొలగించాలి

మామిడి పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కనక మహాలక్ష్మి

నూజివీడు: కురిసిన భారీ వర్షాలకు మామిడి తోటల్లో కొమ్మలు విరగటం, చెట్లు ఒరగటం వంటివి జరిగే అవకాశం ఉందని, మామిడి తోటల్లో వీలైనంత త్వరగా నీటిని నీటిని బయటకు పంపించే ఏర్పాట్లు చేసుకోవాలని నూజివీడు మామిడి పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బొర్రా కనక మహాలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ కొత్తగా నాటిన మొక్కలకు 2 నుంచి 3 అడుగుల ఎత్తు ఉండే కర్రలను ఊతంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఒరిగిన లేదా పడిపోయిన చిన్న చెట్లను లేపి మట్టిని ఎగదోయాలని చెప్పారు. విరిగిన కొమ్మలను కత్తిరించి పైభాగాన బోర్డో పేస్ట్ లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను పూతగా పూయాలని సూచించారు. చెట్ల మధ్య దున్ని తేమ ఆవిరి అయ్యేలా చూడాలని కోరారు. యూరియా 500 గ్రాములు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 500 గ్రాములు, పశువుల ఎరువు 25 కిలోల చొప్పున ఒక్కో చెట్టుకు వేసుకోవాలన్నారు. చెట్లు త్వరగా కోలుకునేందుకు పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు, బోరాక్స్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని వివరించారు.

క్లుప్తంగా

పటిష్టంగా చెరువులు

చాట్రాయి: మండలంలోని సాగు నీటి చెరువులు పటిష్టంగా ఉన్నాయని తహసీల్దార్ డి.ప్రశాంతి అన్నారు. బుధవారం మండలంలోని చెరువులను ఆమె పరిశీలించి మాట్లాడారు. గరిష్ట నీటి మట్టంతో చెరువులు ఉన్నాయని, వరదలను తట్టుకునే స్థాయిలో చెరువు గట్లు ఉన్నాయని ఆమె చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు

చాట్రాయి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశామని ఎంఈఓ బ్రహ్మచారి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 28 ఎస్జీటీ పోస్టులు కొరతగా ఉన్నాయని వాటిని సర్దుబాటు చేసేందుకు ముసునూరు, లింగపాలెం, చింతలపూడి మండలాల ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించి 13 పోస్టులను సర్దుబాటు చేశామని చెప్పారు.

పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయండి

చాట్రాయి:కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లంకా నిర్మల అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రెయిన్ల పూడిక, తాగునీటి సరఫరాను గ్రామ పంచాయతీలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

నరసాపురం(విస్సన్నపేట): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీఓ ఎస్. వెంకటరమణ అన్నారు. మండలంలోని నరసాపురం గ్రామంలో బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధి హామీ పథకంలో వనం– మనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీఓ అనురాధ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎంబీడీ శ్యామల పాల్గొన్నారు.

పూడిక తొలగింపు

చాట్రాయి: చనుబండ పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం చిన్న చెరువు అలుగు పూడికను తొలగించారు. చిన్న చెరువు అలుగు పూడిపోవడంతో స్థానిక కొత్త దళితవాడ ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. దీంతో జేసీబీతో అలుగు పూడికను తొలగించి వరదను పెద్ద చెరువుకు తరలించారు. కార్యక్రమంలో సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి, వైఎస్సార్ సీపీ నాయకులు వనమా వాసు, విస్సంపల్లి పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

కోతకు గురైన ఆకువాని చెరువు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): అధిక వర్షాలతో కొండపల్లిలోని ఆకువాని చెరువు బుధవారం కోతకు గురైంది. చెరువులోని నీరు 30వ నంబర్ జాతీయ రహదారిపైకి బుధవారం పొంగి ప్రవహించింది. రోడ్డుపైకి నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పటికే అనేక ఆక్రమణలకు గురై కట్టడాలు, వ్యవసాయ పొలాలుగా మారిన చెరువులో నీటి నిల్వలు ఉండేవి కావు. అయితే ఇటీవలి కాలంలో కురిసిన అధిక వర్షాలకు చెరువులోకి చేరిన నీటితో కట్ట కొంతమేర కోతకు గురైంది.

మళ్లీ పొంగుతున్న ఏనుగుగడ్డ వాగు

చిలుకూరు(ఇబ్రహీంపట్నం): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న అధిక వర్షాలకు ఏనుగు గడ్డ వాగు మళ్లీ పొంగి ప్రవహిస్తోంది. చిలుకూరు గ్రామంలో ఆర్ అండ్‌బి రహదారిపై నీరు చేరింది. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికే వరద ప్రభావంతో నీటి ముంపునకు గురైన గ్రామానికి ఏనుగు గడ్డ వాగు ప్రవాహం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. అధికారులు సహాయక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

విధుల్లో చేరిన వలంటీర్లు

తిరువూరు: ఎన్నికల సమయంలో నిలిపివేసిన గ్రామ, వార్డు వలంటీర్లను బుధవారం ప్రభుత్వాదేశాల మేరకు విధుల్లోకి తీసుకున్నారు. తిరువూరు పట్టణంలో 202 మంది వలంటీర్లుండగా 140 మంది, రూరల్‌లో 242 మంది వలంటీర్లకు 18 మంది విధుల్లో చేరినట్లు అధికారులు తెలిపారు. వీరిని వరద సహాయక చర్యల నిమిత్తం పంపనున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు రాజీనామా చేసిన వలంటీర్లను మాత్రం విధుల్లో చేర్చుకోలేదు.

ఉత్తమ ఉపాధ్యాయినిగా పుష్పలత

ఆగిరిపల్లి: ఉత్తమ ఉపాధ్యాయినిగా ఆగిరిపల్లి జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని పులి పుష్పలత ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు ఎంఈఓలు సర్వేశ్వరరావు, కొవ్వలి ఆనంద్ కుమార్ అభినందనలు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

తిరువూరు: స్థానిక జగన్నాథపురం కాలనీలోని పాటిమీద ఆంజనేయస్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి బుల్లితెర నటి బండి నళినీ కుమారి రూ.లక్షా 1,116 బుధవారం వితరణ ఇచ్చారు. ఆలయ ధర్మకర్త వెల్లంకి సురేంద్ర బాబుకు నళినీకుమారి తండ్రి ఆలపాటి గంగ రాజు ఈ నగదును అందజేశారు. ట్రస్టు సభ్యులు కొల్లిపర సుబ్బారావు, సంకా మల్లికార్జున రాంబాబు, కె. గోపాల్ పాల్గొన్నారు.

నవజాత శిశువు మృతదేహం లభ్యం

తిరువూరు: స్థానిక స్వామి అయ్యప్ప దేవాలయ సమీపంలో బుధవారం ఒక మృత శిశువును గుర్తుతెలియని వ్యక్తులు పడేశారు. పసిబిడ్డను గుడ్డలో చుట్టి పొదల్లో పడేయగా కుక్కలు బయటికి లాగాయి. స్థానికుల సమాచారం మేరకు తిరువూరు సెక్టార్–1 ఎస్ఐ సత్యనారాయణ శిశువు మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రి మార్చురీకి తరలించారు.

శాంతించిన కృష్ణమ్మ

- తగ్గిన వరద ప్రవాహం
- సొంత ఇళ్లకు చేరుకుంటున్న బాధితులు
- పశువుల మృత కళేబరాలు తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది



ఇబ్రహీంపట్నం ఫెర్రీ డౌన్‌లో వరదనీరు



ఫెర్రీలో వరద తాకిడికి గురై మృతిచెందిన గేదెలను ట్రాక్టర్‌లో తరలిస్తున్న మున్సిపల్ సిబ్బంది



ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లో ఆహార పొట్లాల పంపిణీ

ఇబ్రహీంపట్నం: గడిచిన నాలుగు రోజులుగా ఎగువ ప్రాంతాల నుంచి ప్రవాహం పెరగడంతో కృష్ణానదికి వరద పోటెత్తింది. ఉగ్రరూపం దాల్చిన కృష్ణమ్మ వివిధ గ్రామాలను ముంచెత్తింది. ప్రజల జీవనం అస్తవ్యస్తమైంది. శాంతించిన వరద నీరు గ్రామాలను వీడి కృష్ణమ్మ ఒడిలోకి బుధవారం చేరింది. అయినప్పటికీ ఫెర్రీలోని పలు లోతట్టు ప్రాంతాలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. నీటిలోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఇబ్రహీంపట్నం నుంచి ఫెర్రీకి వెళ్లే ప్రధాన రహదారిపై వరదనీరు తగ్గడంతో సహాయక శిబిరాలు, బంధువుల ఇళ్లకు చేరిన ఒక్కొక్కరు తమ సొంత ఇళ్లకు చేరుకుంటున్నారు. ఇళ్లు, ఇంటి ప్రాంగణాల్లో ఉన్న అనేక వస్తువులు వరదలో కొట్టుకుపోవడంతో ప్రజలు భారీగా నష్టపోయారు. వరద ముంపు వీడటంతో అపార్ట్‌మెంట్ సెల్లార్లు, ఇళ్ల ముందు నీటి ముంపునకు గురైన కార్లు, బైకులను మరమ్మతు చేపట్టేందుకు యజమానులు తరలిస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి కొట్టుకొచ్చి మృతిచెందిన గేదెలను మున్సిపాలిటీ సిబ్బంది బయటకు తరలించారు. వరదకు కొట్టుకొచ్చిన విష సర్పాలు, పురుగులు ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సహాయక శిబిరాల్లో బాధితులను పట్టించుకునే వారులేరు. ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ సహాయక శిబిరం వద్ద గతంలో ఉన్న మద్యం దుకాణం తెరవడంతో బాధితుల్లో కొందరు అభ్యంతరం తెలిపారు. ఆహారం ప్యాకెట్లు కోసం బాధితులు ఎగబడటం కనిపించింది.

ముంపులోనే వాణిజ్య పంటలు



చంద్రగూడెం వద్ద నీటిలో నానుతున్న పత్తి చేను

మైలవరం: గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మైలవరం నియోజకవర్గంలో వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయి. నియోజకవర్గంలోని మైలవరం మండలంలో పత్తి 4 వేల ఎకరాలు, జీ.కొండూరు మండలంలో 6,100 ఎకరాలు, ఇబ్రహీంపట్నం మండలంలో 550 ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు. మైలవరం మండలంలో పెసలు సుమారుగా 100 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వీటితో పాటు కూరగాయలు, మొక్కజొన్న తదితర పంటలు కూడా దిబ్బతిన్నాయని రైతులు చెబుతున్నారు. మైలవరం వ్యవసాయ శాఖాధికారులు పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పత్తికి ఇప్పటి వరకు రూ.20 నుంచి 25 వేల రూపాయల వరకు ఖర్చు చేశామని పత్తి రైతు వెంకటరత్నం తెలిపారు. తాను ఏడు ఎకరాల్లో పెసర పంట సాగు చేశానని, ఈ వర్షానికి పంట మొత్తం మునిగి దెబ్బతిందని, ఇప్పటివరకు రూ.2.30 లక్షలు పెట్టుబడి పెట్టానని బొర్రగూడెం గ్రామానికి చెందిన రైతు జె. శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

పీఏసీఎస్‌లో నీట మునిగిన ఎరువులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీపట్నం ప్రాథమిక వ్యవసాయ కో–ఆపరేటివ్ సొసైటీలో రైతుల కోసం నిల్వ ఉంచిన ఎరువుల బస్తాలు వరద ముంపునకు గురయ్యాయి. సొసైటీ ఇన్‌చార్జ్, విజయవాడ సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగదుర్గ ఎరువులను బుధవారం పరిశీలించారు. యూరియా 500 బస్తాలు, కాంప్లెక్స్ ఎరువులు మరో 200 మొత్తం 700 బస్తాలు నీటికి తడిసి నీరుగారాయని సొసైటీ కార్యదర్శి రవికుమార్ తెలిపారు. ఎరువుల విలువ సుమారు రూ.3.50 లక్షల వరకు ఉంటుందన్నారు. పంచనామా నిర్వహించి జిల్లా కో–ఆపరేటివ్ సంఘానికి నివేదిక ఇస్తామన్నారు. రెండురోజుల ముందుగానే వరద ప్రవాహం పెరుగుతుందని తెలిసినప్పటికీ ఎరువులను ముందస్తుగా సురక్షిత ప్రాంతానికి తరలించకపోవడం వల్లనే రైతుల కోసం ఉంచిన ఎరువులు నీటి పాలయ్యాయని రైతులు ఆరోపిస్తున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

ముసునూరు: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా నివారణ సబ్ యూనిట్ అధికారి యలమంద అన్నారు. ముసునూరు పీహెచ్‌సీ వైద్యాధికారి షకీనా ఇవాంజిలిన్ అధ్యక్షతన స్థానిక పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వర్షాలు అధికమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్తచెదారం, మురుగు నీరు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కాచి చల్లార్చిన నీరు తాగాలని సూచించారు. జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే ఆరోగ్య కేంద్రానికి రావాలని వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మురళీ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నామని..



మైలవరం నుంచి విజయవాడకు వాటర్ బాటిల్స్ పంపుతున్న నివృతరావు, సభ్యులు



రాయనపాడులో భోజనాలు వడ్డిస్తున్న మల్లాది వెంకటేశ్వరరావు



నూజివీడు నుంచి విజయవాడకు భోజనం ప్యాకెట్లు పంపిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

మైలవరం: వరద ముంపుకు గురై ఇబ్బందులు పడుతున్న వారికి స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజలు మేమున్నామంటూ అండగా నిలుస్తున్నారు. వారికి తోచిన సాయం చేస్తున్నారు. బాధితులకు కొందరు ఆహార పొట్లాలు పంపిణీ చేయగా మరికొందరు పులిహోర ఇస్తున్నారు. ఇంకొందరు వాటర్‌ప్యాకెట్లు అందజేస్తున్నారు. మైలవరం చాంబర్ ఆఫ్ కామర్స్ సహకారంతో బుధవారం 4 వేల వాటర్ బాటిల్స్ విజయవాడలో పంపిణీ చేశామని గౌరవాధ్యక్షులు, మైలవరం జమీందారు ఎస్వీ ఎన్ నివృతరావు తెలిపారు. ఎస్ఎస్ బ్యాడ్మింటన్ ఏరీనా సభ్యులు దునకా ఏడుకొండలు వరద బాధిత కుటుంబానికి రూ.5 వేల నగదు, నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం, వస్త్రాలు అందజేశారు.

- రాయనపాడు(విజయవాడరూరల్): రాయనపాడు అశోక్‌నగర్ కాలనీకి సమీపంలోని పునరావాస కేంద్రంలో వరద బాధితులకు మల్లాది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం భోజనాలు పంపిణీ చేశారు. ఉప సర్పంచి కలపాల రాజేష్, ఎమ్మార్పీస్ నాయకులు పాల్గొన్నారు.
- నూజివీడు: రోటరీ క్లబ్ ఆఫ్ నూజివీడు మ్యాంగో టౌన్ ఆధ్వర్యంలో 3 వేల ఆహార పొట్లాలు, 5 వేల వాటర్ ప్యాకెట్లను వరద బాధితుల సహాయార్థం బుధవారం విజయవాడకు తరలించారు. పట్టణంలోని పెద్ద చెరువుకు గండి పడి ముంపు బారిన పడిన బాధితులకు స్థానిక వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసరాలను అందజేశారు. 20 గృహాల వారికి బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయలను పంపిణీ చేశారు.
- విస్సన్నపేట: విజయవాడ వరద బాధితులకు స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంలో ఆహార ప్యాకెట్లను తరలించారు. తహసీల్దార్ లక్ష్మీ కల్యాణి, జగ్జీవన్‌రామ్ యూత్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.
- ఇబ్రహీంపట్నం: ఏపీఎస్ఈబీ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ నాగరాజు ఆహారం ప్యాకెట్లు, పాలు, బిస్కెట్లు అందజేశారు. గ్రేస్ మినిస్ట్రీస్ చర్చి డైరెక్టర్ ఎం.ఎలీషా చిలుకూరులో పాలు, రొట్టెలు, కోడిగుడ్లు అందజేశారు. ఫెర్రీలో లయన్స్ క్లబ్ ఆఫ్ వీఆర్కే నగర మహిళ ఆధ్వర్యంలో పాలు, తాగునీరు అందించారు. కాచవరంలో సర్పంచి దండుబోయిన రాజేంద్ర ప్రసాద్ బాధితులకు అన్నదానం చేశారు. మూలపాడులో ఓల్డ్ ఐరన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక లారీ వరిగడ్డిని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ బాధితులకు అందించారు.

ఆగిరిపల్లి: విజయవాడ వరద బాధితులకు పోతవరప్పాడులోని గాడ్స్ మినిస్ట్రీస్ ఆశ్రమ నిర్వాహకుడు పాల్ రమేష్ ఆధ్వర్యంలో 2 వేల బిర్యానీ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ అందజేశారు. తహసీల్దార్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఐదు వేల మందికి బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

కూలిన గురుకుల పాఠశాల ప్రహరీ

రెడ్డిగూడెం(మైలవరం): గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలకు రెడ్డిగూడెం మండలం రంగాపురంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రహరీ పలు చోట్ల కూలిపోయింది. పాత నాగులూరు వద్ద మైలవరం, విస్సన్నపేట ఆర్ అండ్ బీ రహదారి పూర్తిగా ధ్వంసమైంది.



వర్షంతో రోడ్లు జలమయం



మైలవరం: మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి మైలవరం మండలంలోని పల్లపు ప్రాంతాలు వర్షం నీటితో నిండిపోయాయి. మైలవరంలోని తిరువూరు రోడ్డు, చంద్రాల, గణపవరం రోడ్లు జలమయమయ్యాయి. తుపాను ప్రభావంతో గత రాత్రి వర్షం కురవడంతో చంద్రాలలోని పెద్ద చెరువుకి గండిపడి గణపవరం మీదుగా రోడ్లపై వరద నీరు ప్రవహిస్తూ చెరువులను తలపిస్తోంది. మరో మూడు రోజులు వర్షాలు ఉంటాయని వస్తున్న వార్తలతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

అప్రమత్తంగా ఉండండి



రాయనపాడు(విజయవాడరూరల్): బుడమేరు వరద పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ రూరల్ తహసీల్దార్ బి.సుగుణ అన్నారు. బుధవారం రాయనపాడు గ్రామంలో వరద పరిస్థితిని ఆమె పరిశీలించి మాట్లాడారు. బుడమేరు కాల్వలో 3 అడుగుల వరద పెరిగిందన్నారు. మండలంలోని కొత్తూరు తాడేపల్లి, పైడూరుపాడు, రాయనపాడు, గొల్లపూడి గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండలంలోని 19 గ్రామాలు వరద ముంపులోనే ఉన్నాయని, అన్ని గ్రామాల్లోని బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తహసీల్దార్ తెలిపారు.

వరద బాధితులు పునరావాస కేంద్రాలకు తరలాలి

నూజివీడు ఆర్డీఓ భవానీ శంకరి



చెక్కపల్లి పెద్ద చెరువు వద్ద ముంపు పరిస్థితిని పరిశీలించి మాట్లాడుతున్న ఆర్డీఓ భవానీ శంకరి

ముసునూరు: వరద బాధితులు సహాయ, పునరావాస కేంద్రాలకు తరలాలని నూజివీడు ఆర్డీఓ భవానీశంకరి అన్నారు. బుధవారం సాయంత్రం ముసునూరు, వలసపల్లి, రమణక్కపేట వరద ప్రాంతాలు, చెక్కపల్లి పెద్ద చెరువు ముంపు ప్రాంతాల్లో ఆమె తహసీల్దార్ రాజకుమార్, అధికారులతో కలిసి పర్యటించారు. శనివారం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మండలంలోని సూరేపల్లి, బాసవరప్పాడు వాగులు, వంకలు, చిన్నాచితకా వాగుల్లోని వరద నీరు వచ్చి పెద్ద చెరువులో కలవడంతో, దానిలో వరద ఉధృతి పెరిగిందని, దిబ్బగూడెం, అంబేద్కర్ కాలనీలు ముంపునకు గురయ్యాయని, గ్రామంలోని సగభాగం జలదిగ్బంధమైందని స్థానికులు వివరించారు. కార్యక్రమంలో డీటీ ఎమిలీ కుమారి, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

వలసపల్లి ఉప సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



ముసునూరు: వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ఇటీవల వలసపల్లి ఉప సర్పంచ్, పార్టీ సీనియర్ నేత దారగాని వెంకట సుబ్బారావు మాతృమూర్తి నాగేశ్వరమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నాగవల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నేతలతో కలిసి దారగాని సుబ్బారావు కుటుంబ సభ్యులను ప్రతాప్ అప్పారావు పరామర్శించారు. జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీ రాజా నాయన, సొసైటీ అధ్యక్షుడు దేవినేని సుబ్రహ్మణ్యం, సర్పంచ్ పేరం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పటిష్టంగా చెరువులు

చాట్రాయి: మండలంలోని సాగు నీటి చెరువులు పటిష్టంగా ఉన్నాయని తహసీల్దార్ డి.ప్రశాంతి అన్నారు. బుధవారం మండలంలోని చెరువులను ఆమె పరిశీలించి మాట్లాడారు. గరిష్ట నీటి మట్టంతో చెరువులు ఉన్నాయని, వరదలను తట్టుకునే స్థాయిలో చెరువు గట్లు ఉన్నాయని ఆమె చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు

చాట్రాయి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశామని ఎంఈఓ బ్రహ్మచారి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 28 ఎస్జీటీ పోస్టులు కొరతగా ఉన్నాయని వాటిని సర్దుబాటు చేసేందుకు ముసునూరు, లింగపాలెం, చింతలపూడి మండలాల ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించి 13 పోస్టులను సర్దుబాటు చేశామని చెప్పారు.

పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయండి

చాట్రాయి:కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లంకా నిర్మల అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రెయిన్ల పూడిక, తాగునీటి సరఫరాను గ్రామ పంచాయతీలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

నరసాపురం(విస్సన్నపేట): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీఓ ఎస్. వెంకటరమణ అన్నారు. మండలంలోని నరసాపురం గ్రామంలో బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధి హామీ పథకంలో వనం– మనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీఓ అనురాధ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎంబీడీ శ్యామల పాల్గొన్నారు.

పూడిక తొలగింపు

చాట్రాయి: చనుబండ పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం చిన్న చెరువు అలుగు పూడికను తొలగించారు. చిన్న చెరువు అలుగు పూడిపోవడంతో స్థానిక కొత్త దళితవాడ ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. దీంతో జేసీబీతో అలుగు పూడికను తొలగించి వరదను పెద్ద చెరువుకు తరలించారు. కార్యక్రమంలో సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి, వైఎస్సార్ సీపీ నాయకులు వనమా వాసు, విస్సంపల్లి పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

కోతకు గురైన ఆకువాని చెరువు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): అధిక వర్షాలతో కొండపల్లిలోని ఆకువాని చెరువు బుధవారం కోతకు గురైంది. చెరువులోని నీరు 30వ నంబర్ జాతీయ రహదారిపైకి పొంగి ప్రవహించింది. రోడ్డుపైకి నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పటికే అనేక ఆక్రమణలకు గురై కట్టడాలు, వ్యవసాయ పొలాలుగా మారిన చెరువులో నీటి నిల్వలు ఉండేవి కావు. అయితే ఇటీవలి కాలంలో కురిసిన అధిక వర్షాలకు చెరువులోకి చేరిన నీటితో కట్ట కొంతమేర కోతకు గురైంది.

మళ్లీ పొంగుతున్న ఏనుగుగడ్డ వాగు

చిలుకూరు(ఇబ్రహీంపట్నం): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న అధిక వర్షాలకు ఏనుగు గడ్డ వాగు మళ్లీ పొంగి ప్రవహిస్తోంది. చిలుకూరు గ్రామంలో ఆర్ అండ్‌బి రహదారిపై నీరు చేరింది. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికే వరద ప్రభావంతో నీటి ముంపునకు గురైన గ్రామానికి ఏనుగు గడ్డ వాగు ప్రవాహం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. అధికారులు సహాయక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

విధుల్లో చేరిన వలంటీర్లు

తిరువూరు: ఎన్నికల సమయంలో నిలిపివేసిన గ్రామ, వార్డు వలంటీర్లను బుధవారం ప్రభుత్వాదేశాల మేరకు విధుల్లోకి తీసుకున్నారు. తిరువూరు పట్టణంలో 202 మంది వలంటీర్లుండగా 140 మంది, రూరల్‌లో 242 మంది వలంటీర్లకు 18 మంది విధుల్లో చేరినట్లు అధికారులు తెలిపారు. వీరిని వరద సహాయక చర్యల నిమిత్తం పంపనున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు రాజీనామా చేసిన వలంటీర్లను మాత్రం విధుల్లో చేర్చుకోలేదు.

ఉత్తమ ఉపాధ్యాయినిగా పుష్పలత

ఆగిరిపల్లి: ఉత్తమ ఉపాధ్యాయినిగా ఆగిరిపల్లి జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని పులి పుష్పలత ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు ఎంఈఓలు సర్వేశ్వరరావు, కొవ్వలి ఆనంద్ కుమార్ అభినందనలు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

తిరువూరు: స్థానిక జగన్నాథపురం కాలనీలోని పాటిమీద ఆంజనేయస్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి బుల్లితెర నటి బండి నళినీ కుమారి రూ.లక్షా 1,116 బుధవారం వితరణ ఇచ్చారు. ఆలయ ధర్మకర్త వెల్లంకి సురేంద్ర బాబుకు నళినీకుమారి తండ్రి ఆలపాటి గంగరాజు ఈ నగదును అందజేశారు. ట్రస్టు సభ్యులు కొల్లిపర సుబ్బారావు, సంకా మల్లికార్జున రాంబాబు, కె. గోపాల్ పాల్గొన్నారు.

నవజాత శిశువు మృతదేహం లభ్యం

తిరువూరు: స్థానిక స్వామి అయ్యప్ప దేవాలయ సమీపంలో బుధవారం ఒక మృత శిశువును గుర్తుతెలియని వ్యక్తులు పడేశారు. పసిబిడ్డను గుడ్డలో చుట్టి పొదల్లో పడేయగా కుక్కలు బయటికి లాగాయి. స్థానికుల సమాచారం మేరకు తిరువూరు సెక్టార్–1 ఎస్ఐ సత్యనారాయణ శిశువు మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రి మార్చురీకి తరలించారు.

వేదన మిగిల్చిన వరద

- ధ్వంసమైన వంతెనలు, రహదారులు
- దెబ్బతిన్న వరి, పత్తి పంటలు
- తాగునీటికి సైతం ఇబ్బందులు


తిరువూరు పట్టణానికి తాగునీరందించే పంపింగ్ స్కీమ్‌ను పరిశీలిస్తున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ కస్తూరిబాయి, అధికారులు


తిరువూరు మండలం టేకులపల్లి వద్ద వరద ప్రవాహానికి ధ్వంసమైన రహదారి

తిరువూరు: అల్పపీడన ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, వరదలతో వంతెనలు, రహదారులు పలుచోట్ల పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎన్నో ఆశలతో సాగుచేసిన పంటలు దెబ్బతిన్నాయి. చుట్టూ నీరు ఉన్నా దాహార్తి తీర్చుకునేందుకు గుక్కెడు మంచినీరు సైతం బాధితులకు లభించడంలేదు. వర్షాలు, వరదలు ప్రజలకు తీరని వేదన మిగిల్చాయి.

ముంపులో ఫిల్టర్ పాయింట్లు, బోర్లు..

తిరువూరు మండలంలో తాగునీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది. రక్షిత మంచినీటి పథకాల కోసం ఏర్పాటు చేసిన మోటార్లు, పైపులైన్లు వరద నీటిలో మునిగిపోవడంతో గత వారం రోజులుగా పలు గ్రామాలకు తాగునీరందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తిరువూరు నగర పంచాయతీ పరిధిలో కట్టెలేరు పంపింగ్ స్కీముకు అనుబంధంగా ఉన్న ఫిల్టర్ పాయింట్లు, బోర్లు వరదలో మునిగిపోయాయి. కట్టెలేరు వరద ఉధృతి తగ్గకపోవడంతో రక్షిత మంచినీటి సరఫరా నిలిచిపోయింది. ప్రతి రోజూ 3 లక్షల లీటర్లకు పైగా రక్షితనీటిని కుళాయిల ద్వారా సరఫరా చేసే నగర పంచాయతీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. ట్యాంకర్ల ద్వారా పలు వార్డుల్లో తాగునీటి సరఫరా చేపట్టింది. బుధవారం కట్టెలేరు వద్ద వరద ఉధృతిని పరిశీలించిన అధికారులు మరో 10 రోజుల వరకు పంపింగ్ స్కీము పునరుద్ధరించే అవకాశం లేదని చెబుతున్నారు. మండలంలోని కట్టెలేరు, పడమటి వాగు పరివాహక గ్రామాల్లో కూడా రక్షిత మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉంది.

ధ్వంసమైన రహదారులు, వంతెనలు

భారీవర్షాలతో తిరువూరు మండలంలోని గ్రామీణ రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అడసర్లపాడు–తిరువూరు, శ్రీరాంపురం–పేరువంచ, తిరువూరు– రఘునాథబంజరు, జీకొత్తూరు–చౌటపల్లి, గానుగపాడు–టేకులపల్లి, మల్లేల– లక్ష్మీపురం రహదారులపై పలుచోట్ల కల్వర్టులు, వంతెనలు ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. కట్టెలేరు, పడమటివాగు, వెదుళ్లవాగు, విప్పలవాగుల వరద ఉధృతితో గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు నిలిపివేశారు.

5వేల ఎకరాలకు పైగా నష్టం

మండలంలో సాగులో ఉన్న ఖరీఫ్ వరి, పత్తి పైర్లు వరదనీటిలో మునిగిపోయాయి. వాగుల్లో వరద నీరు పొలాల్ని ముంచెత్తడంతో వరిపైర్లకు పెద్దఎత్తున నష్టం వాటిల్లింది. మండలంలో 5 వేల ఎకరాలకు పైగా ఖరీఫ్ పైర్లు దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. నీట మునిగిన పంటలను కాపాడుకునేందుకు రైతులు యత్నిస్తున్నారు.

మామిడి తోటల్లో నీటిని తొలగించాలి

మామిడి పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కనక మహాలక్ష్మి

నూజివీడు: కురిసిన భారీ వర్షాలకు మామిడి తోటల్లో కొమ్మలు విరగటం, చెట్లు ఒరగటం వంటివి జరిగే అవకాశం ఉందని, మామిడి తోటల్లో వీలైనంత త్వరగా నీటిని నీటిని బయటకు పంపించే ఏర్పాట్లు చేసుకోవాలని నూజివీడు మామిడి పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బొర్రా కనక మహాలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ కొత్తగా నాటిన మొక్కలకు 2 నుంచి 3 అడుగుల ఎత్తు ఉండే కర్రలను ఊతంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఒరిగిన లేదా పడిపోయిన చిన్న చెట్లను లేపి మట్టిని ఎగదోయాలని చెప్పారు. విరిగిన కొమ్మలను కత్తిరించి పైభాగాన బోర్డో పేస్ట్ లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను పూతగా పూయాలని సూచించారు. చెట్ల మధ్య దున్ని తేమ ఆవిరి అయ్యేలా చూడాలని కోరారు. యూరియా 500 గ్రాములు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 500 గ్రాములు, పశువుల ఎరువు 25 కిలోల చొప్పున ఒక్కో చెట్టుకు వేసుకోవాలన్నారు. చెట్లు త్వరగా కోలుకునేందుకు పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు, బోరాక్స్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని వివరించారు.

శాంతించిన కృష్ణమ్మ

- తగ్గిన వరద ప్రవాహం
- సొంత ఇళ్లకు చేరుకుంటున్న బాధితులు
- పశువుల మృత కళేబరాలు తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది


ఇబ్రహీంపట్నం ఫెర్రీ డౌన్‌లో వరదనీరు


ఫెర్రీలో వరద తాకిడికి గురై మృతిచెందిన గేదెలను ట్రాక్టర్‌లో తరలిస్తున్న మున్సిపల్ సిబ్బంది


ఇబ్రహీంపట్న రింగ్ సెంటర్‌లో ఆహార పొట్లాల పంపిణీ

ఇబ్రహీంపట్నం: గడిచిన నాలుగు రోజులుగా ఎగువ ప్రాంతాల నుంచి ప్రవాహం పెరగడంతో కృష్ణానదికి వరద పోటెత్తింది. ఉగ్రరూపం దాల్చిన కృష్ణమ్మ వివిధ గ్రామాలను ముంచెత్తింది. ప్రజల జీవనం అస్తవ్యస్తమైంది. శాంతించిన వరద నీరు గ్రామాలను వీడి కృష్ణమ్మ ఒడిలోకి బుధవారం చేరింది. అయినప్పటికీ ఫెర్రీలోని పలు లోతట్టు ప్రాంతాలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. నీటిలోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఇబ్రహీంపట్నం నుంచి ఫెర్రీకి వెళ్లే ప్రధాన రహదారిపై వరదనీరు తగ్గడంతో సహాయక శిబిరాలు, బంధువుల ఇళ్లకు చేరిన ఒక్కొక్కరు తమ సొంత ఇళ్లకు చేరుకుంటున్నారు. ఇళ్లు, ఇంటి ప్రాంగణాల్లో ఉన్న అనేక వస్తువులు వరదలో కొట్టుకుపోవడంతో ప్రజలు భారీగా నష్టపోయారు. వరద ముంపు వీడటంతో అపార్ట్‌మెంట్ సెల్లార్లు, ఇళ్ల ముందు నీటి ముంపునకు గురైన కార్లు, బైకులను మరమ్మతు చేపట్టేందుకు యజమానులు తరలిస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి కొట్టుకొచ్చి మృతిచెందిన గేదెలను మున్సిపాల్టీ సిబ్బంది బయటకు తరలించారు. వరదకు కొట్టుకొచ్చిన విష సర్పాలు, పురుగులు ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సహాయక శిబిరాల్లో బాధితులను పట్టించుకునే వారులేరు. ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ సహాయక శిబిరం వద్ద గతంలో ఉన్న మద్యం దుకాణం తెరవడంతో బాధితుల్లో కొందరు అభ్యంతరం తెలిపారు. ఆహారం ప్యాకెట్లు కోసం బాధితులు ఎగబడటం కనిపించింది.

ముంపులోనే వాణిజ్య పంటలు


చంద్రగూడెం వద్ద నీటిలో నానుతున్న పత్తి చేను

మైలవరం: గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మైలవరం నియోజకవర్గంలో వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయి. నియోజకవర్గంలోని మైలవరం మండలంలో పత్తి 4 వేల ఎకరాలు, జీ.కొండూరు మండలంలో 6,100 ఎకరాలు, ఇబ్రహీంపట్నం మండలంలో 550 ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు. మైలవరం మండలంలో పెసలు సుమారుగా 100 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వీటితో పాటు కూరగాయలు, మొక్కజొన్న తదితర పంటలు కూడా దిబ్బతిన్నాయని రైతులు చెబుతున్నారు. మైలవరం వ్యవసాయ శాఖాధికారులు పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పత్తికి ఇప్పటివరకు రూ.20 నుంచి 25 వేల రూపాయల వరకు ఖర్చు చేశామని పత్తి రైతు వెంకటరత్నం తెలిపారు. తాను ఏడు ఎకరాల్లో పెసర పంట సాగు చేశానని, ఈ వర్షానికి పంట మొత్తం మునిగి దెబ్బతిందని, ఇప్పటివరకు రూ.2.30 లక్షలు పెట్టుబడి పెట్టానని బొర్రగూడెం గ్రామానికి చెందిన రైతు జె. శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

పీఏసీఎస్‌లో నీట మునిగిన ఎరువులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీపట్నం ప్రాథమిక వ్యవసాయ కో–ఆపరేటివ్ సొసైటీలో రైతుల కోసం నిల్వ ఉంచిన ఎరువుల బస్తాలు వరద ముంపునకు గురయ్యాయి. సొసైటీ ఇన్‌చార్జ్, విజయవాడ సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగదుర్గ ఎరువులను బుధవారం పరిశీలించారు. యూరియా 500 బస్తాలు, కాంప్లెక్స్ ఎరువులు మరో 200 మొత్తం 700 బస్తాలు నీటికి తడిసి నీరుగారాయని సొసైటీ కార్యదర్శి రవికుమార్ తెలిపారు. ఎరువుల విలువ సుమారు రూ.3.50 లక్షల వరకు ఉంటుందన్నారు. పంచనామా నిర్వహించి జిల్లా కో–ఆపరేటివ్ సంఘానికి నివేదిక ఇస్తామన్నారు. రెండురోజుల ముందుగానే వరద ప్రవాహం పెరుగుతుందని తెలిసినప్పటికీ ఎరువులను ముందస్తుగా సురక్షిత ప్రాంతానికి తరలించకపోవడం వల్లనే రైతుల కోసం ఉంచిన ఎరువులు నీటి పాలయ్యాయని రైతులు ఆరోపిస్తున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

ముసునూరు: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా నివారణ సబ్ యూనిట్ అధికారి యలమంద అన్నారు. ముసునూరు పీహెచ్‌సీ వైద్యాధికారి షకీనా ఇవాంజిలిన్ అధ్యక్షతన స్థానిక పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వర్షాలు అధికమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్తచెదారం, మురుగు నీరు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కాచి చల్లార్చిన నీరు తాగాలని సూచించారు. జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే ఆరోగ్య కేంద్రానికి రావాలని వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మురళీ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నామని..


రాయనపాడులో భోజనాలు వడ్డిస్తున్న మల్లాది వెంకటేశ్వరరావు


మైలవరం నుంచి విజయవాడకు వాటర్ బాటిల్స్ పంపుతున్న నివృతరావు, సభ్యులు


నూజివీడు నుంచి విజయవాడకు భోజనం ప్యాకెట్లు పంపిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

మైలవరం: వరద ముంపుకు గురై ఇబ్బందులు పడుతున్న వారికి స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజలు మేమున్నామంటూ అండగా నిలుస్తున్నారు. వారికి తోచిన సాయం చేస్తున్నారు. బాధితులకు కొందరు ఆహార పొట్లాలు పంపిణీ చేయగా మరికొందరు పులిహోర ఇస్తున్నారు. ఇంకొందరు వాటర్‌ప్యాకెట్లు అందజేస్తున్నారు. మైలవరం చాంబర్ ఆఫ్ కామర్స్ సహకారంతో బుధవారం 4 వేల వాటర్ బాటిల్స్ విజయవాడలో పంపిణీ చేశామని గౌరవాధ్యక్షులు, మైలవరం జమీందారు ఎస్‌వీ ఎన్ నివృతరావు తెలిపారు. ఎస్ఎస్ బ్యాడ్మింటన్ ఏరీనా సభ్యులు దునకా ఏడుకొండలు వరద బాధిత కుటుంబానికి రూ.5 వేల నగదు, నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం, వస్త్రాలు అందజేశారు.

- రాయనపాడు(విజయవాడరూరల్): రాయనపాడు అశోక్‌నగర్ కాలనీకి సమీపంలోని పునరావాస కేంద్రంలో వరద బాధితులకు మల్లాది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం భోజనాలు పంపిణీ చేశారు. ఉప సర్పంచి కలపాల రాజేష్, ఎమ్మార్పీస్ నాయకులు పాల్గొన్నారు.
- నూజివీడు: రోటరీ క్లబ్ ఆఫ్ నూజివీడు మ్యాంగో టౌన్ ఆధ్వర్యంలో 3 వేల ఆహార పొట్లాలు, 5 వేల వాటర్ ప్యాకెట్లను వరద బాధితుల సహాయార్థం బుధవారం విజయవాడకు తరలించారు. పట్టణంలోని పెద్ద చెరువుకు గండి పడి ముంపు బారిన పడిన బాధితులకు స్థానిక వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసరాలను అందజేశారు. 20 గృహాల వారికి బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయలను పంపిణీ చేశారు.
- విస్సన్నపేట: విజయవాడ వరద బాధితులకు స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంలో ఆహార ప్యాకెట్లను తరలించారు. తహసీల్దార్ లక్ష్మీ కల్యాణి, జగ్జీవన్‌రామ్ యూత్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.
- ఇబ్రహీంపట్నం: ఏపీఎస్ఈబీ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ నాగరాజు ఆహారం ప్యాకెట్లు, పాలు, బిస్కెట్లు అందజేశారు. గ్రేస్ మినిస్ట్రీస్ చర్చి డైరెక్టర్ ఎం.ఎలీషా చిలుకూరులో పాలు, రొట్టెలు, కోడిగుడ్లు అందజేశారు. ఫెర్రీలో లయన్స్ క్లబ్ ఆఫ్ వీఆర్కే నగర మహిళ ఆధ్వర్యంలో పాలు, తాగునీరు అందించారు. కాచవరంలో సర్పంచి దండుబోయిన రాజేంద్ర ప్రసాద్ బాధితులకు అన్నదానం చేశారు. మూలపాడులో ఓల్డ్ ఐరన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక లారీ వరిగడ్డిని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ బాధితులకు అందించారు.
- ఆగిరిపల్లి: విజయవాడ వరద బాధితులకు పోతవరప్పాడులోని గాడ్సే మినిస్ట్రీస్ ఆశ్రమ నిర్వాహకుడు పాల్ రమేష్ ఆధ్వర్యంలో 2 వేల బిర్యానీ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ అందజేశారు. తహసీల్దార్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఐదు వేల మందికి బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

వర్షంతో రోడ్లు జలమయం



మైలవరం: మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి మైలవరం మండలంలోని పల్లపు ప్రాంతాలు వర్షం నీటితో నిండిపోయాయి. మైలవరంలోని తిరువూరు రోడ్డు, చంద్రాల, గణపవరం రోడ్లు జలమయమయ్యాయి. తుపాను ప్రభావంతో గత రాత్రి వర్షం కురవడంతో చంద్రాలలోని పెద్ద చెరువుకి గండిపడి గణపవరం మీదుగా రోడ్లపై వరద నీరు ప్రవహిస్తూ చెరువులను తలపిస్తోంది. మరో మూడు రోజులు వర్షాలు ఉంటాయని వస్తున్న వార్తలతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

అప్రమత్తంగా ఉండండి



రాయనపాడు(విజయవాడరూరల్): బుడమేరు వరద పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ రూరల్ తహసీల్దార్ బి.సుగుణ అన్నారు. బుధవారం రాయనపాడు గ్రామంలో వరద పరిస్థితిని ఆమె పరిశీలించి మాట్లాడారు. బుడమేరు కాల్వలో 3 అడుగుల వరద పెరిగిందన్నారు. మండలంలోని కొత్తూరు తాడేపల్లి, పైడూరుపాడు, రాయనపాడు, గొల్లపూడి గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండలంలోని 19 గ్రామాలు వరద ముంపులోనే ఉన్నాయని, అన్ని గ్రామాల్లోని బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తహసీల్దార్ తెలిపారు.

గ్రామీణ రహదారులు ధ్వంసం


మల్లమ్మ చెరువు నీటితో గండి పడిన అక్కపాలెం రహదారి


కోతకు గురైన ఎరుకోపాడు-గుళ్లపూడి రోడ్డు

తిరువూరు: తిరువూరు మండలంలోని పలు గ్రామీణ రహదారులు వరదకోతకు గురయ్యాయి. తిరువూరు మండలం ఎరుకోపాడు నుంచి గుళ్ళపూడి వెళ్ళే ఆర్ అండ్‌బీ రహదారి గుర్రప్పు వాగు వరద నీటితో కోతకు గురైంది. చింతలపాడు, ఎరుకోపాడు గ్రామాల నుంచి గంపలగూడెం మండలానికి వెళ్లే గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తిరువూరు సమీపంలోని మల్లమ్మ చెరువు నీటితో అక్కపాలెం వెళ్లే రహదారికి గండి పడింది. రాకెట్ సప్లయ్ చానల్ నుంచి ఉధృతంగా పడమటి వాగు నీరు చెరువులకు చేరుతుండటంతో కట్టలు తెగే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కూలిన గురుకుల పాఠశాల ప్రహరీ

రెడ్డిగూడెం(మైలవరం): గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలకు రెడ్డిగూడెం మండలం రంగాపురంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రహరీ పలు చోట్ల కూలిపోయింది. పాత నాగులూరు వద్ద మైలవరం, విస్సన్నపేట ఆర్ అండ్ బీ రహదారి పూర్తిగా ధ్వంసమైంది.